



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## గుంటూరు పల్నాడు

మంగళవారం 1 జులై 2025 - పేజీలు 8


# వంటింటి పొగ..! ఆరోగ్యానికి సెగ..!!





3 లో

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వాహనాలు, కొన్ని పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాల వల్ల గాలి తీవ్రంగా కలుషితమవుతోంది. ఇప్పటికీ గుంటూరు, పల్నాడు జిల్లాలోని అనేక ప్రాంతాల్లో గ్రామీణ ప్రజలు ఇంట్లో వంట కోసం కట్టెల పొయ్యిలు విరివిగా వాడుతున్నారు. అయితే, ఇంట్లో వంట కోసం కట్టెల పొయ్యిలు, పిడకలు వంటివి వాడటం వల్ల ఇంటిగాలి గరళంగా మారుతోంది. ఇది మహిళల ఆరోగ్యాన్ని హరించడంతో పాటు ఆయా ప్రాంతాల్లో ఇళ్లలో ఉన్న.శిశువులకూ చాలా హాని కలిగిస్తోంది. వాయు కాలుష్యం అనగానే వాహనాలూ, పరిశ్రమల నుంచి, వ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే పొగ మాత్రమే గుర్తుకొస్తుంది. వాహనాలు, పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాల వల్ల గాలి తీవ్రంగా కలుషితమవుతోంది. అయితే, ఇంట్లో వంట కోసం కట్టెల పొయ్యిలు, పిడకలు వంటివి వాడటం వల్ల ఇంటిగాలి గరళంగా మారుతోంది. ఇది మహిళల ఆరోగ్యాన్ని హరించడంతో పాటు శిశువులకూ చాలా హాని కలిగిస్తోంది...

- గుంటూరు జిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో

## పౌర సంబంధాల ఉప సంచాలకులకు ఘనంగా వీడ్కోలు

### పదవీ విరమణ చేసిన అబ్దుల్ రఫీక్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులుగా పదవి విరమణ చేసిన అబ్దుల్ రఫీక్‌ని సోమవారం సాయంత్రం బ్రాడీపేట లోని జిల్లా సమాచార, పౌర సంబంధాల కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్ ఓ జె.శ్యామ్ కుమార్, ఎఐఐఈలు కిషోర్, మస్తాన్, పీఆర్వో వై.వెంకటేశ్వర్లు, ఏవీఎస్ కృష్ణయ్య, సీనియర్ సహాయకులు డి.సురేష్, టైపిస్టులు సిహెచ్.శివరామకృష్ణ, ఎస్. బుజ్జి, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీలను తక్షణమే పరిష్కరించండి

### అధికారులను ఆదేశించన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని, ఎలాంటి సందర్భంలో కూడా బియండ్ ఎస్ ఎల్ ఏలోకి వెళ్లకూడదని కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఇన్ చార్జి కలెక్టర్ ఏ.బార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్.సి.కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్.ఓ ఖాజావలి, ఆర్డీవో శ్రీనివాస రావు ప్రజల నుండి 260 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల మిగతా 3వ పేజీలో

## ఏడాదిలోనే ఇంటింటికీ పథకాలు

- ప్రతిఒక్కరికీ ప్రయోజనాలు : చీఫ్ విప్ జీవీ
- రేపు వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశం
- జులై 2 నుంచి ప్రభుత్వ విజయాలపై క్షేత్రస్థాయిలో ప్రచారంపై దిశానిర్దేశం



**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే ఇంటింటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, ప్రతిఒక్కరికీ ఏదొక రూపంలో ప్రయోజనం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఇదే విషయంలో జులై-2 నుంచి నియోజకవర్గం మొత్తం విస్తృత ప్రచారం నిర్వహించబో తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ తొలి ఏడాది విజయాలు తెలియజేయడంతో పాటు ప్రజల్లోకి వెళ్లి, వారి సమస్యలను అర్థం చేసుకుని చేసిన మంచిని వివరించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. అందుకే ఈ కార్యక్రమం విజయవంతం కావడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఇందుకు సంబంధించి మంగళవారం వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. రేపు ఉదయం 9.30 గంటలకు నరసరావుపేట రోడ్డులోని గంగినేని కల్యాణ మండపంలో ఈ సమావేశం జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వ మిగతా 3వ పేజీలో

## మున్సిపల్ అధికారుల తీరు పై మండిపడ్డ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
గుంటూరు మున్సిపల్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి సోమవారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో మండిపడ్డారు. అధికారులు తాము అడిగిన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలకు తాను సంతృప్తి చెందటం లేదని, ప్రతి ప్రశ్నకు సమాధానం కూడా దాటవేత ధోరణి సరికాదన్నారు. గతంలో తాను హెూర్డింగ్, %బాజుణ% డిస్ప్లే ఏర్పాటు విషయంలో తాను అడిగిన ప్రశ్నకు సంబంధం లేకుండా సమాధానం ఇస్తున్నారని, నగరంలో యాడ్ ఏజన్సీలు కోట్లాది రూపాయలు కార్పొరేషన్‌కు చెల్లించాలని అధికారులే చెప్తున్నారు. అసలు వారు కార్పొరేషన్ సూచించిన ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా? అనేది అధికారులు పరిశీలించాలి. అదేవిధముగా ఖాళీ స్థలాల విషయంలో అనేక సార్లు కార్పొరేషన్, కమిషనర్ దృష్టికి తాను తీసుకోనివచ్చినా అధికారుల చర్యలు శూన్యమన్నారు. గతంలో తాను శానిటరీ డ్రైవ్ నిర్వహించినప్పుడు మేయర్, కమిషనర్, పర్యటించినప్పుడు ఖాళీ స్థలాలు చిట్టడవులను తలపించాయని, కమిషనర్ ఆ సమయంలో వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించినా కూడా సిబ్బంది పట్టించుకోలేదని, దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుం టున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. నల్లచెరువు, సాయి ఆదిత్య స్కూల్ ప్రాంతాలతో పాటు పలు చోట్ల రహదారుల పనులు అర్ధాంతరంగా నిలిచిపోవటం వలన ప్రజలు ఆ దారిలో నడవలేక ఇబ్బందులు ఎదురుకుం టున్నారని వెంటనే పనులు పూర్తయేలాగా చూడాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. నగరంలో పారిశుధ్యం పడకేసిందని ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ రోగాల పాలవుతున్నా నగర పాలక సిబ్బంది నిర్లక్ష్యం వీడడం లేదని, ప్రధాన రహదారులలో వీధి దీపాలు కూడా లేవని, శివారు ప్రాంతాలలో ప్రజలు సూర్యాస్తమయం తరువాత బయటకొచ్చే పరిస్థితి లేదని, పలు చోట్ల అంధకారం నెలకొనడంతో ద్విచక్ర వాహనదారులతో పాటు పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని కాబట్టి వెంటనే వీధి దీపాల ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు.

### ఇంటర్ విద్యార్థికి శాలివాహన సంఘం ఆర్థిక సాయం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ బలాపురం వెంకయ్య నాయకత్వంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బలాపురం భాస్కర్ శ్రీనివాస్ సారథ్యంలో గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం వేములూరుపాడు గ్రామానికి చెందిన తొర్లికొండ గౌతమ్ ఇంటర్మీడియట్ చదువు కొరకు ఆ విద్యార్థి గుంటూరు జిల్లా కమిటీని ఆర్థిక సహాయం చేయాలని కోరగా జిల్లా కమిటీ సానుకూలంగా స్పందించి తొర్లికొండ గౌతమ్ అనే విద్యార్థికి చదువు నిమిత్తం గుంటూరు జిల్లా కమిటీ ఆర్థిక సహాయాన్ని సేకరించి 25,000 అక్షరాల ఇరవై ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఇందుర్తి శివన్నారాయణ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారపు అంకమ్మరావు జిల్లా సహాయ కార్యదర్శి రాజవరపు శ్రీనివాసరావు కోరంపల్లి అనిల్, కేతన పద్మారావు, గుంటూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుబ్బారావు ,గుంటూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ యనగందుల పూర్ణచంద్రరావు ఫిరంగిపురం మండలం ఉపాధ్యక్షుడు రాజవరపు సురేష్ పూసుకురి వెంకటేశ్వరరావు కొండూరి వెంకటేశ్వర్లు పుసులూరి సురేష్ బొంకూరి బ్రహ్మయ్య ఆకారపు సాంబయ్య, రాజవరపు సుబ్బారావు గుమ్మడిదల వెంకటేశ్వర్లు మాదుగుల వెంకటరత్నం రాజవరపు శివకోటేశ్వరరావు చిడతన గళ్ళ కాశయ్య లక్ష్మణ్ మరియు జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగిపురం మండల కమిటీ సభ్యులు వేములూరుపాడు గ్రామ కమిటీ సభ్యులు తొర్లికొండ గౌతమ్ ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో ఎదగాలని సభ్యులు కోరుకున్నారు.

### అర్జీ ఇచ్చిన గంటల వ్యవధిలో పరిష్కారం చూపిన నగర కమిషనర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని జిజిహెచ్ రైల్వే స్టేషన్ వైపు ఉన్న తమ తల్లి అలవాల రాధిక జీవనోపాధి టిఫిన్ బండిని తొలగించారని, తమ కుటుంబానికి ఆదరవుగా ఉన్న టిఫిన్ బండిని అక్కడే పెట్టుకునేలా అవకాశం కల్పించాలని సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మీకి యశ్వంత్ అనే బాలుడు అర్జీ అందజేశాడు. కలెక్టర్ ఆదేశాల మేరకు గంటల వ్యవధిలో రాధికకు జిజిహెచ్ ఎదుట టిఫిన్ బండి పెట్టుకోవడానికి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్థలం చూపారు. భవిష్యత్ లో కూడా రాధిక టిఫిన్ బండి తొలగించకుండా పట్టణ ప్రణాళి అధికారులు భాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.

### ఏఎస్ఐ అంబటిని సత్కరించిన ఐజి



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై అంబటి శ్రీనివాసరావును గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ సోమవారం సత్కరించారు. 1988 సంవత్సరంలో ఉమ్మడి గుంటూరు జిల్లా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ గా విధుల్లో చేరారు. వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ కాలక్రమేణ హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సైగా ఉద్యోగోన్నతులు పొంది ప్రస్తుతం ఐజీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందటం జరిగినది. ఈ సందర్భంగా ఐజీతో పాటు సీఐ ఫిరోజ్, కార్యాలయ పోలీస్ సిబ్బంది ఆయనకు ఘన సన్మానం చేసి, శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని మనస్ఫూర్తిగా కోరారు.

## స్థానిక ప్రభుత్వాలకు నిధులు, విధులు, అధికారాలను సంపూర్ణంగా బదలాయించండి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నివారించదగిన ప్రమాదాల నుండి మనిషి ప్రాణాలను కాపాడుట మంచి పాలనకు గీటురాయి అని. కానీ, కొందరి అవగాహనారాహిత్యం, ప్రచార ఆర్భాటం, అధికారుల ఉదాసీనతల కారణంగా నిత్యం అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భానుప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన లోక్ సభ సెక్రెటరీ జనరల్ కు లేఖ రాశారు. ఈ విషయమై విలేకర్లతో మాట్లాడుతూ మన రాష్ట్రంలో, దేశంలో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలలో చాలావరకు నివారించదగినవేనని అన్నారు. స్థానిక ప్రభుత్వాలకు రాజకీయ జోక్యం లేని అధికారాలను ఇచ్చి చట్టాలను, నిబంధనలను అతిక్రమించే వారికి ఎప్పటికప్పుడు అపరాధ రుసుము విధించే విధంగా మొబైల్ టీం లను ఏర్పాటు చేసి ప్రతిరోజు పట్టణాన్ని పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకునే విధానం ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. 1919 లో అమృత్సర్ లోని జలియన్వాలా బాగ్ కాల్పులలో మరణించిన వారి సంఖ్య 379 గా ఉంటే, రోడ్డు ప్రమాదాలు కారణంగా చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో ఒక దశాబ్ద కాలంలో చనిపోయిన వారి సంఖ్య అంతకంటే ఎక్కువ అనేది నివ్వెర గొలిపే చేదు నిజం అని అన్నారు.రోజు రోజుకు పెరిగిపోతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సౌకర్యవంతమైన ప్రశాంత జీవితానికి భంగం వాటిల్లకుండా పటిష్టమైన చర్యలు చేపట్టేలా కార్యాచరణ రూపొందించాలని లేఖలో కోరారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు ఆటలు, పాటలు, నృత్యాలు, కథలు, నాటికలు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పెద్దకూరపాడు మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు, విద్యాశాఖ అధికారి 2 తాడిశెట్టి సత్యనారాయణ కోరారు. సోమవారం పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి తల్లికి వందనంలో భాగంగా డ్రాయింగ్ ,కథలు, పాటలు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పాఠశాలలో సాధారణ విద్యతోపాటు, సృజనాత్మకత విద్య, ఇతర అంశాలు నేర్పవలసిన బాధ్యత అన్ని పాఠశాలలపై ఉందన్నారు అప్పుడు మాత్రమే విద్యార్థులు బహుముఖ రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కరించాలి : ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను చట్టపరిధిలో మాత్రమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల – పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమం" జరిగినది. ప్రజల నుచి ఎస్పీ ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదులను స్వీకరించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధుల ఫిర్యాదుల పట్ల దృష్టి సారించి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో తగిన న్యాయం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమణమూర్తి, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, నేర విభాగం డిఎస్పి శివాజీ, సీ ఐ బిలాలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఇమ్మడిశెట్టి రాంబాబు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని లోయల హైస్కూల్‌లో నందు ప్రధానోపాధ్యాయులు ఇమ్మడిశెట్టి వెంకట రాంబాబు రిటైర్‌మెంట్ సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పాల్గొన్నారు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి ఇమ్మడిశెట్టి వెంకట రాంబాబు చేసిన కృషిని జీవి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంటింటి పొగ..! ఆరోగ్యానికి సెగ...!!

**గుంటూరు జిల్లా నేటిదినపత్రిక సూర్య బ్యూరో**

వాయు కాలుష్యం అనగానే వాహనాలూ, పరిశ్రమల నుంచి, వ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే పొగ మాత్రమే గుర్తుకొస్తుంది. కానీ నాలుగు గోడల మధ్య పుట్టుకొచ్చే ఉద్గారాలు సైతం గాలిని విషతుల్యం చేస్తాయి. ఇదే గృహ వాయు కాలుష్యం అంటారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు గ్రామీణ కట్టెల పొయ్యి వల్లగృహ వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతోందని, గృహిణులు అధికస్థాయిలో బ్లాక్ కార్బన్ కాలుష్య ప్రభావంతో ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని ఇటీవల 'ఇండియా క్లీన్ ఎయిర్ సమ్మిట్-2024'లో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించారు. దేశవ్యాప్తంగా వెలువడుతున్న మొత్తం కర్బన ఉద్గారాల్లో ఇళ్ల వాటా 20-40శాతమని, నగరాల్లో కంటే గ్రామాల్లోనే గృహ వాయు కాలుష్యం ఎక్కువగా ఉంటోందని ఆమె ఆందోళన వ్యక్తంజేశారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది ఇప్పటికీ వంట కోసం కట్టెలు, బొగ్గులు, పిడకలు వంటి ఘన, జీవ ఇంధనాలనే ఎక్కువగా వాడుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది కాలుష్య కారక వంటచెరకునే వినియోగిస్తున్నారు. ఇటీవల ఈ విషయాన్ని ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు కూడా వెల్లడించింది. 2015 నాటికే ప్రపంచవ్యాప్తంగా అందరికీ తక్కువ ధరకు సుస్థిర, ఆధునిక ఇంధనం అందుబాటులోకి రావాలన్నది ఐరాస లక్ష్యం. పలు దేశాలు ఇప్పటికీ ఆ దిశగా ముందుకు సాగడంలేదని ఐరాస ఆవేదన వ్యక్తం చేసింది. భారత్‌లోనూ ఎంతో మంది వంటలకు స్వచ్ఛమైన ఇంధనం వాడటం లేదు. ఘన, జీవ ఇంధనాల మూలంగా మహిళలు ఊపిరితిత్తులు, గుండె, కాలేయ సంబంధిత



వ్యాధుల బారిన పడుతున్నారు. క్యాన్సర్లు సైతం ఎక్కువ అవుతున్నాయి. గృహ వాయు కాలుష్యం గర్భిణుల ఆరోగ్యం, కడుపులోని బిడ్డలపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచవ్యాప్తంగా అతి సూక్ష్మ ధూళికణాలు (పీఎం 2.5), వంట పొగ కారణంగా 2019లో దాదాపు 60 లక్షల మంది శిశువులు నెలలు నిండకముందే జన్మించారని, 30 లక్షల మంది తక్కువ బరువుతో పుట్టారని కాలిఫోర్నియా వర్సిటీ అధ్యయనం వెల్లడించింది. గృహ వాయు కాలుష్యం మూలంగా నవజాత శిశు మరణాలు సైతం సంభవిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఏటా 32 లక్షలకు పైగా మరణాలు గృహ వాయు కాలుష్యం వల్లనే సంభవిస్తున్నాయి. వారిలో అయిదేళ్లలోపు చిన్నారులు రెండు లక్షలకు మించి ఉంటున్నారు. వంట పొగతో మహిళల ఆరోగ్యం గుల్లవడంతో పాటు పర్యావరణానికీ తీవ్ర హాని కలుగుతోందని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన (పీఎంయూవై) పథకాన్ని ప్రారంభించింది. 2023 మార్చి నాటికి దేశంలో 10 కోట్లకు పైగా కుటుంబాలు ఎల్‌పీజీ కనెక్షన్లు పొందగా.. వాటిలో దాదాపు 50శాతం ఒక్కసారి కూడా సిలిండర్‌ను తీసుకోలేదని పరిశీలనలు చెబుతున్నాయి. అంటే- గ్యాస్ పొయ్యిలు ఉన్నా, ఎంతోమంది వంట కోసం ప్రమాదకర ఘన, జీవ ఇంధనాలనే ఉపయోగిస్తున్నారని అర్థమవుతోంది. పల్లెల్లో కొందరు వంటకోసం గ్యాస్ స్టౌలు వాడుతుంటే, నీరు కాచుకోవడానికి మాత్రం కట్టెల పొయ్యిలనే వినియోగిస్తున్నారు.

**రాయితీ తగ్గి...**

ఘన, జీవ ఇంధన వినియోగం భవిష్యత్తులో మానవాళి ఆరోగ్యానికి పెను ముప్పుగా పరిణమించనుందని గుర్తించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ, శాస్త్రీయ - పారిశ్రామిక పరిశోధనా మండలి, ఇంధన వనరుల సంస్థ (టెరి) ప్రత్యేక మార్గదర్శకాలను వెలువరించాయి. వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. పెరుగుతున్న సిలిండర్ ధరలు, రాయితీల్లో కోత తదితర కారణాలతో పీఎంయూవై లబ్ధిదారులు చాలామంది మళ్లీ పాత పద్ధతులకే మళ్లుతున్నారు. ప్రభుత్వాలు రాయితీలు పెంచి పేద కుటుంబాలపై ధరాభారాన్ని తగ్గించాలి. కట్టెలు, బొగ్గు, పిడకల వినియోగం వల్ల పెరిగే కాలుష్యం, ఆరోగ్యానికి అవి కలగజేసే ప్రమాదాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి. ఎల్‌పీజీ సిలిండర్లను వాడేలా ప్రజలను ప్రోత్సహించాలి.

**వాయువా.. విషమా?**

ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం గాలిలో అతి సూక్ష్మ ధూళికణాలు (పీఎం2.5) ఘనపు మీటరుకు అయిదు మైక్రోగ్రాములకు మించ కూడదు. నిరుడు చాలా దేశాల్లో అవి నిర్దేశిత ప్రమాణాలకన్నా ఎన్నో రెట్లు ఎక్కువగా పోగుపడ్డాయి. అతి సూక్ష్మ ధూళికణాల సగటు సాంద్రత అత్యధికంగా ఉన్న దేశాలు చాలా ఉన్నాయి.

# అత్యధిక ఆక్సిజన్‌ను అందించే కోనో కార్పస్‌ను కాపాడుకుందాం

## ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.బయ్యపురెడ్డి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లో కోనోకార్పస్ (దుబాయ్) మొక్కల పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, అత్యధిక ఆక్సిజన్ ను అందించే మొక్క కోనో కార్పస్ అని ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఎం కె. బయ్యపు రెడ్డి పేర్కొన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో కోనో కార్పస్ (దుబాయ్) మొక్కలను రక్షించుకుందాం అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రముఖ పర్యావరణ వేత్త, కోనోకార్పస్ మొక్కల పరిశోధకులు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో వృక్షశాస్త్ర ఆచార్యులు ప్రొఎం కె.బయ్యపు రెడ్డి ప్రసంగించారు. ప్రపంచంలో 80 దేశాలకు పైగా విస్తరించిన కోనో కార్పస్ అత్యధిక కార్బన్ డై యాక్సైడ్ ను తీసుకుని అత్యధికంగా ఆక్సిజన్ అందిస్తూ వాయు కాలుష్యాన్ని, ధ్వని కాలుష్యాన్ని నివారించడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సమాజంలో కల్పవృక్షం లాంటి అన్ని ప్రయోజనాలను అందించే వృక్షం ఏది లేదని, కొన్ని పండ్లు, కొన్ని మొక్కలు కలప, కొన్ని మొక్కలు పువ్వులు అందిస్తాయని, కోనోకార్పస్ మొక్క ఎలాంటి నిర్వహణ వ్యయం లేకుండా వేగంగా పెరుగుతూ పచ్చదనాన్ని అందిస్తూ, పర్యావరణ హితంగా కాలుష్యాన్ని తగ్గిస్తూ సమాజానికి మేలు కలిగిస్తుందన్నారు. కలుషితమైన నేలలోని భారీ లోహాలను గ్రహిస్తుందని, నేల పునరుద్ధరణ కు తోడ్పడుతుందని, నీటి శుద్ధికరణకు సహాయ పడుతుందని వివరించారు. పారిశ్రామిక కాలుష్యాన్ని, వాహన కాలుష్యాన్ని సమర్థవంతంగా నిరోధించ గలదన్నారు. భారతదేశం విదేశాల నుండి టమాటో, బంగాళదుంప, మొక్కజొన్న, గోధుమ, కాఫీ, పొగాకు, మిరపకాయ లాంటి అనేక మొక్కలను తెచ్చుకుని



ఉపయోగించుకుంటున్నామని ఇలాంటి పరిస్థితులలో కోనోకార్పస్ విదేశీ మొక్కని ప్రచారం చేయడం అర్ధ రహితమన్నారు. కోనోకార్పస్ పుప్పొడి ద్వారా అలర్జీ సమస్యలు వస్తాయనే ప్రచారం అపోహాలు తప్ప ఎక్కడ ఆధారాలు లేవన్నారు. బెంగళూరులోని ఇంటర్నేషనల్ స్కూల్ల లో వేలాది విద్యార్థులు చదువుచున్న చోట వేలాది కోనో కార్పస్ మొక్కలున్నా అలర్జీ లాంటి ఫిర్యాదులు ఏమి రాలేదన్నారు .అలర్జీ వ్యక్తిగతమని కొందరికి పాలు, మరికొందరికి వంకాయ లాంటి ఆహార ఉత్పత్తులు అలర్జీని కలిగిస్తాయన్నారు. ఎడారి ప్రాంతాలలో ఈ మొక్క అద్భుతమైన పచ్చదనాన్ని అందిస్తుందని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మొక్కల మాఫియా గత 70 సంవత్సరాలుగా వేలాది కోట్ల రూపాయలు స్వాహా చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ లో కోనోకార్పస్ మొక్కలు వారి దోపిడీకి అడ్డంగా ఉన్నాయని అర్థ రహిత ఆరోపణలు చేస్తున్నారన్నారు. 33 శాతం అటవీ విస్తీర్ణం అవసరం కాగా మనదేశంలో 24.6శాతం మాత్రమేనని ఆంధ్రప్రదేశ్ లో 22 శాతం మాత్రమే ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులలో సమాజానికి, పర్యావరణానికి తోడ్పడే కోనో కార్పస్ మొక్కలను కాపాడుకోవడం వృక్ష ప్రేమికుల అందరి బాధ్యత అన్నారు. ప్రముఖ వృక్ష ప్రేమికుడు ప్లాంట్ పెథాలజీ ప్రొఫెసర్ యేళ్ళ రత్తయ్య ప్రసంగిస్తూ మొక్క సహజ లక్షణం కిరణజన్య సంయోగ క్రియ ద్వారా పగలు కార్బన్ డై ఆక్సైడ్ ను తీసుకుని ఆహారం తయారు చేసుకుని ఆక్సిజన్ ను విడుదల చేస్తుందని తెలుపుతూ, కోనోకార్పస్ పై చేస్తున్న దుష్ప ప్రచారాన్ని ఖండించారు. నిపుణుల సలహాలు తీసుకోకుండా, శాస్త్రీయ పరిశోధనలు చేయకుండా, రాజకీయ నేతలు అవాస్తవాలను ప్రజల ముందు ఉంచడం భావ్యం కాదన్నారు. భూమి కోతను కోనోకార్పస్ నివారిస్తుందని తెలిపారు. వేగంగా పెరిగే శక్తి ఉన్న కోనోకార్పస్ పై ఉన్న అపోహాలను తొలగించి ప్రజలను జాగృతులను చేసి కోనోకార్పస్ చెట్లను రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీవశాస్త్ర నిపుణులు, పర్యావరణ హితుడు జి. గోపాలకృష్ణ ప్రసంగిస్తూ జనచైతన్య వేదిక హైదరాబాద్, తిరుపతి లలో కోనోకార్పస్ పై సదస్సులు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా సత్ఫలితాలు వచ్చాయన్నారు. కోనోకార్పస్ వేళ్ళు 7 మీటర్ల కన్నా లోతుగా వెళ్ళవని అటువంటి పరిస్థితులలో భూగర్భ జలాలను అధికంగా తీసుకుంటాయనే ప్రచారం అర్థరహితమన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్,సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణ రెడ్డి, జై ఆంధ్ర డెమొక్రటిక్ ఫోరం కార్యదర్శి అవధానుల హరి, కోవిడ్ ఫైటర్స్ అధ్యక్షులు అల్లాబక్షు, మానవత నేతలు చావా శివాజీ, టీ. వి. సాయిరాం, ఆలా అనంత రామయ్య వి.సుబ్రహ్మణ్యం, సైకం శ్రీనివాస రెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

## అమరావతి మహాగణపతి ఉత్సవ కమిటీ ఏర్పాటు



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులో రాష్ట్రంలోనే అతిపెద్ద భారీ మట్టి అమరావతి మహాగణపతి. గుంటూరుఇన్నర్ రింగ్ రోడ్డులో ఆగస్టులో జరిగే వినాయక చవితిని పురస్కరించుకొని అతిపెద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్ బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ నరేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన వినాయక విగ్రహాన్ని ఆగస్టు 27 న ప్రతిష్ట చేసి కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం లో జరిగే హెూమాలు పూజలు లాగే అన్ని సంప్రదాయ, హెూమాలు, పూజలు, ఇక్కడ కూడా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నాం అని తెలియజేశారు. వినాయక చవితి ఉత్సవం సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని సెక్రెటరీ లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. నిమర్జనం కూడా ప్రతిష్టత్మకంగా ఫైర్ ఇంజెన్స్ తో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్కడే నిమర్జనం చేస్తాం, భక్తుల కోసం వివిధ రకాల స్టాల్స్, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మూవీ ఆర్టిస్టుల ఈవెంట్స్ నిర్వహిస్తున్నాం. స్వచ్ఛమైన నల్ల మట్టి, ఎర్ర మట్టి మరియు హాని కలిగించని రంగులతో చూడముచ్చటగా మట్టి వినాయకుని విగ్రహాన్ని రూపొందిస్తున్నాం అని కమిటీ సభ్యులు తెలియజేశారు. గుంటూరు జిల్లాతో పాటు పల్నాడు, బాపట్ల, కృష్ణ జిల్లాల నుండిపెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలిపారు.

## ఏడాదిలోనే ఇంటింటికీ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జులై రెండో తేదీ నుంచి నిర్వహించనున్న 'సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం' ప్రచారంపై జీవీ ఆంజనేయులు దిశానిర్దేశం చేయనున్నారని వెల్లడించారు. ఈ సమావేశానికి అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, క్లసర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, గ్రామ నూతన కమిటీల అధ్యక్షులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. పార్టీ భవిష్యత్తు కార్యచరణపై ప్రధానంగా చర్చించనున్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు, మూడు పార్టీల సమన్వయంపై చర్చించి దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. నెల రోజుల పాటు సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం' డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై దిశానిర్దేశం చేస్తారని వివరించారు. పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పన, సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని.. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 'సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం అద్భుత అవకాశంగా ఉంటుందని తెలిపారు.

## అర్జీలను తక్షణమే పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

పారిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో సంయుక్త కలెక్టర్ ఎ. భార్గవ తేజ మాట్లాడుతూ ప్రజా సమస్యల పారిష్కార వేదికలో అందిన పిటిషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. మరో 24 గంటల్లో గడువు ముగిసే పిటిషన్లు బియండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్ళకుండా ముందుగా పరిష్కరించా లన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్ నిర్వహణకు సంబంధించి అర్జీదారుని పిర్యాదును సరిగా ఎండార్స్ చేయడం లేదని, సంబంధిత శాఖలో సరైన అధికారికి పంపడం లేదని పై అధికారులు తనిఖీలు నిర్వహించకుండా క్రింది స్థాయి అధికారుల స్థాయిలోనే పరిష్కరించడం జరుగుతుందని, సరిగా స్కాన్ చేయకుండా అప్ లోడ్ చేసున్నారని, గ్రీవెన్స్ రెడ్రసల్ అధికారులే సమస్యను పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సమస్యను పరిష్కరించిన విధానాన్ని క్షుణ్ణంగా తెలియ జేయాలన్నారు.అధికారుల యొక్క పనితీరుపైఫీడ్ బ్యాక్ అంధించాలన్నారు. ప్రజలలో సంతృప్తిస్థాయి శాతం తగ్గుతుందని, ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్.సి., ఎస్.టి., ఉమెన్ కమిషన్, కోర్టు కేసులు కు సంబంధించి నిర్ణీత సమయంలో కౌంటర్ దాఖలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, పీడీ హౌసింగ్, డీఆర్డీఏ ప్రసాద్, విజయలక్ష్మీ, సిపిఓ శేషశ్రీ , జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ డి. శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు మ్ ల్యాండ్ అండ్ సర్వే శాఖ ఏ.డి పవన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్, ఆర్డిఓ కే. శ్రీనివాస రావు, కలెక్టరేట్ ఏవో పూర్ణ చంద్రరావు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్స్ స్కూల్స్ ప్రిన్సిపల్ ఆనంద బాబు పాల్గొన్నారు.



## అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై
# నోడల్ అధికారులు దృష్టి సారించాలి

గుంటూరు, మేజర్ న్యూస్: అన్నక్యాంటీన్లలో మౌలిక వసతులపై నోడల్ అధికారులు దృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని అన్న క్యాంటీన్లలో సమగ్ర మౌలిక వసతులు ఉండేలా నోడల్ అధికారులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రధానంగా లైట్లు, త్రాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశించారు. క్యాంటీన్ పరిసరాల్లో సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, వర్కింగ్ కండిషన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా క్యాంటీన్ సిబ్బందికి సహకరిస్తూ, నిర్దేశిత విధానంలో ఆహారం తీసుకోవడం, తిన్న ప్లేట్ లు పెట్టడం చేయాలన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ దొంగల అరెస్ట్



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల మండల పరిధిలోని వ్యవసాయ భూముల్లో గల ట్రాన్స్ఫార్మర్లను దొంగిలించే ముఠా ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గురజాల డిఎస్పి జగదీష్ మాట్లాడుతూ వెల్దుర్తి ఎస్సై సుమంధర్ వలి కి రాబడిన సమాచారం మేరకు సిరిగిరిపాడు ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ట్రాన్స్ఫార్మర్ దొంగలు పారిపోవడానికి ప్రయత్నించినారు. కానీ ఎస్సై, సిబ్బంది చాకచక్యంగావారిని పట్టుకునిఅరెస్ట్ చేశారు అన్నారు. ఈ ముఠాలో ముగ్గురు ఆడవారు, ఇద్దరు మగవారు కలరు అని, వారి వద్ద నుండి 305 కేజీల రాగి వైరు ను రికవరీ చేశామని ఆ రాగి విలువ2,69,620 ఉంటుందని అన్నారు. గతంలో వీరిపై పది కేసులు ఉన్నాయని, వీరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్ కు పంపుతామన్నారు. ఈ దొంగలను పట్టుకున్న రూరల్ సీఐ భాష, వెల్దుర్తి ఎస్ఐ వలి, సిబ్బందిని డి.ఎస్.పి జగదీష్ అభినందించారు.

## సర్వే చేయాలని
# ఎమ్మార్వోకు వినతి పత్రం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామంలో గల ఆర్ అండ్ బి రోడ్డు నుంచి జమ్ములపాలెం వెళ్ళు డొంక సర్వే చేయించాలని ఈమని గ్రామ రైతులు సోమవారం రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దారు ఐ సునీత కువినతి పత్రం అందజేశారు .గ్రామానికి చెందిన రైతు దేవిశెట్టి సాంబశివరావు మాట్లాడుతూ ఈ డొంక కింద 575 ఎకరాలు పొలం ఉందని,ఇరువైపుల డొంకను ఆక్రమించుకున్నారని పొలము వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని తక్షణమే డొంక ను సర్వే చేయాలని గ్రీవెన్స్ లో తాసిల్దార్ కి వినతి పత్రం అందించినట్లు కోరారు..

# రైతు సంఘ విస్తృత స్థాయి సమావేశం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల రైతు సంఘ కార్యాలయంలో సోమవారం దుగ్గిరాల రైతు సంఘ విస్తృత స్థాయి సమావేశంయే గేశ్వరరావు అధ్యక్షతన జరిగింది .సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ 20వేల రూపాయలను రైతు ఖాతాల్లో జమ చేయాలన్నారు .పంటల బీమా కింద ఇన్సూరెన్స్ పాలసీని ప్రభుత్వమే చెల్లించాలన్నారు .పంటలకు మద్దతు ధర చట్ట రూపం తీసుకురావాలని స్మార్ట్ మీటర్లు ఎత్తివేసి విద్యుత్ సంస్థలను నిలిపివేయాలని కోరారు .రైతుల సమగ్ర చట్టం తీసుకురావాలని భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు కార్డు అందజేసి అన్నదాత సుఖీభవ నిధులు జులైలోనే కౌలు రైతులకు అందజేయాలని కోరారు .తెనాలి డెల్టా లో ఉన్న ప్రధాన కాలువలకు మరమ్మత్తులు చేపట్టి ఖరీఫ్ సీజన్లో నీటిపారుదలకు ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కాలువలో కూడికపోయినా గుర్రపు డెక్క పూడికతీతలను చేపట్టాలని షట్టర్స్ కుమరమ్మతులు చేపట్టాలని కోరారు పెదవడ్లపూడి. హై లె వల్ ఛానల్ నుండి కాలువలకు నీరు అందించాలని కోరారు .రైతు సేవా కేంద్రాల ద్వారా ముడి జింకును రైతులకు సబ్సిడీపై అందజేయాలని అన్నారు .రైతాంగానికి సబ్సిడీ మీద కరెంటు మోటార్ల అందించాలని కోరారు. దుగ్గిరాల ప్రాంతంలో విద్యుత్తుకు తీవ్ర అంతరాయం జరుగుతున్నదని తక్షణమే విద్యుత్ సబ్స్టేషన్ను నిర్మించాలని కోరారు .బకింగ్ హెూమ్ కెనాల్ బ్రాంచ్ కాలవల లో గుర్రపు డెక్క తో నిండిపోయి ప్రవాహానికి అడ్డుగా ఉంటుందని, పంట కాలువలకు నీరు అందే పరిస్థితి. లేనందున తక్షణమే బ్రాంచ్ కాలువలను రిపేరు చేయవలసినదిగా కోరారు .డిఆర్బిసి బ్రెయిన్ లో గుర్రపు డెక్క , తోటి కాడ పేరుకుపోయి అధిక వర్షాలు పడితే వ్యవసాయ భూముల నుండి వర్షపు నీరు మురుగునీరు బయటకు వెళ్లే పరిస్థితి ఉండదని తద్వారా పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని తక్షణమే డ్రయర్స్ రిపేర్ చేయవలసిందిగా కోరారు. రైతు సంఘం మండల అధ్యక్షులు యే గేశ్వరరావు మాట్లాడుతూ కల్తీ విత్తనాలు పురుగుమందు.లను అరికట్టాలని విత్తనాలు ఎరువులు సబ్సిడీపై అందజేయాలని ధాన్యం మొక్కజొన్న నిలువలకు గూడౌన్ సౌకర్యం ను కల్పించాలని ప్రభుత్వం తరపున కోల్డ్ స్టోరేజ్ ను నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో బ్రహ్మేశ్వరరావు, అమిరెడ్డి ,పాములు తదితరులు పాల్గొన్నారు.

## లంక భూములకు
# పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలి



దుగ్గిరాల, మేజర్ న్యూస్. దుగ్గిరాల గ్రామంలోని లంక భూముల్లో సాగు చేసుకుంటున్నా పేద చిన్న సన్నకారు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె .అజయ్.కుమార్ డిమాండ్ చేశారు. దుగ్గిరాల మండలంలోని పెద్ద కొండూరు గ్రామంలో లంకా భూములను సాగు చేస్తున్న రైతులతో సోమవారంసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కౌలు రైతు సంఘం మండల నాయకులు దాసరి విజయలక్ష్మి అధ్యక్షత వహించగా. అప్పారావు మాట్లాడుతూ 4 దశాబ్దాలుగా లంక భూములు సాగు చేస్తున్న పేదలకు ప్రభుత్వ వైపు నుండి ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదని అన్నారు .ప్రధానంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయలేదని తద్వారా బ్యాంకు రుణాలు అందడం లేదని ,వరదలు వచ్చిన సందర్భంలో ప్రభుత్వం నుండి ఎటువంటి నష్టపరిహారమునకు నోచుకోవటం లేదని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని మిర్చి పొగాకు పంటలను పండించిన కౌలు రైతులు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు .గత ఏడాది మే నెలలో దుగ్గిరాల లో పసుపు కోల్డ్ స్టోరేజ్ దగ్ధమైందని ఇప్పటివరకు పసుపు రైతులకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు .దేశవ్యాప్తంగా సంవత్సరం పైన రైతులకు గిట్టుబాటు ధర కావాలని మార్కెట్ సౌకర్యం కల్పించాలని ఆందోళన చేస్తే , ఫలితంగా గిట్టుబాటు కల్పిస్తామని వాగ్దానం చేసినటువంటి ప్రధాని నరేంద్ర మోడీ రైతులను మోసం చేశారని తీవ్రంగా విమర్శించారు .కార్పొరేట్ వ్యవసాయం పేరుతో పేదల దగ్గర ఉన్నటువంటి భూములను ఆదాని, అంబానీలకు కట్టబెట్టే దానికోసం పాలకుల కుట్ర చేస్తున్నారని విమర్శించారు . కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మనవ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ అనేక పర్యాయాలు అధికారులు కలిసినప్పటికీ పట్టించుకునే నాధుడే లేదని అన్నారు .ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ దుగ్గిరాల మండలంలో లంక భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని ఎమ్మార్వో , కలెక్టర్ కు మొరపెట్టుకున్నప్పటికీ ఇంతవరకు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు .అన్నదాత సుఖీభవ కింద రైతులకు కౌలు రైతులకు ప్రభుత్వం అందజేస్తానన్న20వేలరూపాయలను ఇవ్వలేదని అన్నారు. ఉపాధి కార్మికులకు నాలుగైదు వారాలు వేతన బకాయిలు ప్రభుత్వం చెల్లించలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు తదనంతరం సచివాలయం వద్ద ధర్నా నిర్వహించి సచివాల అధికారులకు వినతిపత్రం అందజేశారు .కార్యక్రమంలో లంక భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు కోసం పోరాట కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

# సత్తెనపల్లిలో వెలుగూరి సేవలు వెలకట్టలేనివి: కన్నా



సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ప్రక్కన ఉన్న కీర్తిశేషులు వెలుగూరి వెంకటేశ్వర్లు విగ్రహనికి ఆర్య వైశ్య చలివేంద్ర సంఘము ఆద్వర్యంలో 53 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గజమాల వేసి కన్నా లక్ష్మీనారాయణ ఘన నివాళులు అర్పించారు. అంతేకాకుండా సేవా కార్యక్రమాల్లో భాగంగా దివ్యాంగుడు అయినవోలు శ్రీనివాసరావు కు ట్రై సైకిల్ ను మరో నిరుపేద మహిళకు వెట్ గ్రైండర్ ను కన్నా లక్ష్మీనారాయణ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ఆర్య వైశ్య సంఘము నాయకులు,తెలుగుదేశం పార్టీలో ఉన్న వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు వెలుగూరీ అభిమానులు అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతిఒక్కరికి వెలుగూరి శరత్ బాబు, జమిలి రాధా కృష్ణమూర్తి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రైండర్ ను వెలుగూరి వెంకటేశ్వర్లు కుమార్తె వెచ్చా ఉదయలక్ష్మి దాత గా పంపిణీ చేయగా,కుట్టు మిషన్ ను మరో కుమార్తె తూనుగుంట్ల రాజ్యలక్ష్మి యొక్క ఆర్థిక సహాయంతో పంపిణీ చేశారు. అదేవిదంగా ట్రై సైకిల్ ను మనవళ్ళు వెంకట్ మల్లికార్జునరావు ల యొక్క ఆర్థిక సహాయంతో పంపిణీ చేశారు.

# మాజీ ఎమ్మెల్యే గిరిధర్ ఆస్తులను విద్యుత్ శాఖ జప్తు చేయాలి

## - ఎమ్మెల్యే కుట్రలను జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదించాలి




గుంటూరు సిటీ, మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే మద్దాలగిరి తన స్పిన్నింగ్ మిల్లుల నుండి 42 కోట్ల విద్యుత్ బిల్లులు గత 5 సంవత్సరాల నుండి చెల్లించకుండా మోసం చేశాడని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని ప్రజా సమస్య పరిష్కార వేదికలో సోమవారం ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది షేక్ సుభానికలిసి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మద్దాలగిరి గత వైసిపి ప్రభుత్వం లో తన స్పిన్నింగ్ మిలుగు సంబంధించి 42 కోట్ల బకాయి చెల్లించకుండా తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి మోసం చేశారని ఆరోపించారు. తక్షణమే రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద మాజీ ఎమ్మెల్యే ఆస్తులను స్వాధీన పరుచుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఐదు సంవత్సరాల నుండి రూ.42 కోట్ల పైబడి విద్యుత్ బకాయికి చెల్లించకుండా లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే కి సహకరించిన విద్యుత్ అధికారులకు వెంటనే విధుల నుంచి తొలగించి, వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అప్పటి విద్యుత్ అధికారులపై ఏసీబీ , విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించాలని, ప్రస్తుత ఏపీసీపీడీసీఎల్ మద్దాలిగిరికి ఫారం- ఏ , ఫారం -బి ఇచ్చిన రూ. 42 కోట్ల విద్యుత్ బకాయిపై ఎటువంటి స్పందించలేదు వెంటనే కలెక్టర్ ఫారం- సి ఇచ్చి రెవిన్యూ రికవరీ యాక్ట్ కింద మాజీ ఎమ్మెల్యేకు ఉన్న ఆస్తులను రికవరీ చేయాలని, వాటిని బహిరంగ వేలంపాట నిర్వహించి విద్యుత్ బకాయి జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి కోరారు. ఇప్పటికే ఆయన పేరు మీద ఉన్న కొన్ని ఆస్తులను ఇతరుల పేర్లపై తన ఆస్తులను బదిలాయించి విద్యుత్ బాకీలు చెల్లించకుండా ఉండేందుకు మోసం చేసే ఉద్దేశంతో ఉన్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కైఫ్ పాల్గొన్నారు.

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం: యాగంటి

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల పట్టణం నెహ్రు నగర్ ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం గాదే కిరీట్ రెడ్డి రిటైర్డ్ ఫంక్షన్ కు యాగంటి మల్లికార్జున రావు హాజరై కిరిట్ రెడ్డి ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థి విద్యార్థులు కూటమి ప్రభుత్వం తరఫున అందిస్తున్న స్కూల్ బ్యాగ్స్ మరియు పుస్తకాలను పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ఈ సందర్భంగాయాగంటి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వంలో నిర్వీరమైన విద్యారంగాన్ని అభివృద్ధి బాటలో పట్టిస్తూ స్కూల్స్, కాలేజీలకు మౌలిక వసతులు కల్పించి విద్యా రంగా అభివృద్ధికి నూతన నాంది పలికారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు యువగళం రథసారధి నారా లోకేష్ అని కొనియాడారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థి విద్యార్థులకు స్కూల్స్ ఓపెనింగ్ రోజే పాఠ్యపుస్తకాలు మరియు బ్యాగ్స్ అందించిన ఘనత నారా లోకేష్ కే చెందిందని వెల్లడించారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరూ చదవాలి అనేది మన కూటమి ప్రభుత్వ లక్ష్యం అని వెల్లడించారు తల్లికి వందనం పథకం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే తల్లికి వందనం పథకానికి శ్రీకారం చుట్టాం.అని చంద్రబాబు సూపర్ సిక్స్ లో ప్రధానమైన హామీ తల్లికి వందనం. ఈ తల్లికి వందనం ద్వారా 8,745 కోట్ల రూపాయలను 67,27,000 విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమచేయడం జరిగింది. అర్హులు ఎంతమంది ఉన్నా సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థి విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్న ఘనత దేశం మొత్తం మీద ఒక్కనారా లోకేష్‌కు మాత్రమే సాధ్యం అని వెల్లడించారు.నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సహకారంతో మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామం దగ్గర కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సెంట్రల్ స్కూల్ ఏర్పాటు కాబోతుంది అని వెల్లడించారు.జూలై 5న పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పెట్టబోతున్నాం. ఆ సమావేశంలో తల్లిని ఎలా గౌరవించాలి, ఎలా ఆశీర్వాదం



తీసుకోవాలో నేర్పించేలా చర్యలు తీసుకుంటాం. సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. సమాజంలో మహిళ గౌరవాన్ని నిలబెట్టడమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని యాగంటి మల్లికార్జునరావు వెల్లడించారు.దేశం లో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. ఏడాదిలో రూ.34 వేల కోట్లు అందించాం. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చాం.దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం..16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ కూడా ఇచ్చాం.ఎక్కడా పొరపాట్లు దొర్లకుండా పరీక్షలు నిర్వహిస్తున్నాం. 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నాం. వచ్చే నెల కేంద్రం పీఎం కిసాన్ ఇస్తుంది... అదే రోజున రాష్ట్రం తరపున అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఇస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అర్చకులకు రూ.15 వేలు, నాయీ బ్రాహ్మణులకు రూ.15 వేలు, పాస్టర్లకు రూ.5వేలు, ఇమామ్ మౌజన్లకు రూ.5 వేలు, రూ.10 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తుంది మన కూటమి ప్రభుత్వమని యాగంటి మల్లికార్జున రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కెసిపి సిమెంట్ చీఫ్ జనరల్ మేనేజర్ రమణ , ఎలక్ట్రికల్ డీజీఎం రామకోటేశ్వరరావు , నూటన్స్ కాలేజీ కరస్పాండెంట్ జొన్న శ్రీనివాస్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు , బిజెపి నాయకులు నాసరయ్య , తిక్క కొండలు , దుర్భాగుల ప్రసాద్ రావు ,గోలి వెంకటేశ్వర్లు స్కూల్ టీచర్స్, విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.



## దోస్త్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి పరీక్ష శిబిరం

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ .దుగ్గిరాల గ్రామంలోని దోస్త్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జంపాల కాంప్లెక్స్ నందు సోమవారం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు . దోస్త్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ ప్రారంభించగా కార్యక్రమంలో ప్రవాస భారతీయులు జంపాల సుబ్బారావు ,సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, గద్దె వాసు సర్పంచ్, బి. ఖుషి భాయ్ తాసిల్దార్ సునీత, గూడూరు వెంకటరావు , వల్లూరు నరసింహారావు ,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ , ఝాన్సీ రాణి, ఎన్. రవి. పి .రవి, ఎర్ర మాసు మృత్యుంజయరావు, ఎద్దు ప్రసాదు ,నక్క చిరంజీవి , ,గ్రామస్తులు తదితరులు పాల్గొనగా. వైద్య శిబిరంలో 300 మంది హాజరు కాగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దోస్త్ అధ్యక్షులు గాంధీ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా. దోస్త్ ఆధ్వర్యంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ముఖ్యంగా విద్య ,వైద్యము ,పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు ఉపకార వేతనాలు, తో పాటు పలు ప్రజాప్రయోగ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు .వైద్య శిబిరంలో రోగుల కు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందుల్ని పంపిణీ. చేశారు.

## జూలై 9న జరిగే సమ్మెను

# జయప్రదం చేయండి



తెనాలి, మేజర్ న్యూస్ :అంగన్వాడి ఉద్యోగులను స్కీం వర్కర్లుగా గుర్తించాలని కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని కోరుతూ జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వల్లి కోరారు. సమ్మె ప్రచారంలో భాగంగా కొల్లిపర తూములూరు అంగన్వాడి సెక్టార్లతో ఆయన మాట్లాడారు. అంగన్వాడీలు ఐక్యంగా పోరాడిన ఫలితంగానే కొన్ని హక్కులు సాధించుకోవడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ అమలు అయితే సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు ఉండదని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలుపుతూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొనాలని కోరారు. సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు మద్దతు తో 9న జరిగే సమ్మె కు మద్దతు తెలుపుతుందని వివరించారు. జూలై 9వ తేదీన ఉదయం 9 గంటలకు కొల్లిపర అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీ ప్రారంభమై తహశీల్దార్ కార్యాలయం వరకు జరుగుతుందని తెలిపారు.



## పదవి విరమణ చేసిన

# పారిశుధ్య కార్మికులకు సన్మానం

మేజర్‌న్యూస్-చిలకలూరిపేట: స్థానిక పురపాలక సంఘం ఒకటవ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు గా పని చేస్తూ సోమవారం ఏ,నరసమ్మ.ఏక శిరి వరలక్ష్మి, పదవీ విరమణ చేశారు. ఒకటవ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ రమణ రావు ఆధ్వర్యంలో వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీ హరిబాబు.ముఖ్య అతిథిగా హాజరై పదవి విరమణ చేసిన వారిని ఘనంగా సత్కరించి పీఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్2 శానిటరీ ఇనస్పెక్టర్ సునీత. శానిటేషన్ మేస్త్రీలు సెక్రటరీ లు. సిబ్బంది తో పాటు,ఎఐటియుసి అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సిపిఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగి మృతి



పెద్దకూరపాడు (మేజర్ న్యూస్): మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన భవనం సాంబశివరెడ్డి (70), అనా రోగ్యంతో సోమవారం మృతి చెందారు. సాంబశివ రెడ్డి అమరావతి మండలం లింగా పురం పరిధిలోని కోపరేటివ్ సొసైటీ విధులు నిర్వహిస్తూ రిటైర్డ్ అయ్యారు. గతంలో ఆయన పెదకూరపాడు, అనంతారం, మునుగోడు సొసైటీలు వివిధ సొసైటీలో విధులు నిర్వహించారు. అనారోగ్యంతో సాంబశివారెడ్డి మృతి చెందిన విషయం తెలిసి మునుగోడు సొసైటీ సి ఓ బి సాంబశివరావు,రాములు, మల్లెల శేఖర్ ,టిడిపి నేతలు వసంతరావు,కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఈదా సాంబిరెడ్డి,సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు,75 తాళ్లూరు సొసైటీ మాజీ అధ్యక్షులు వట్టికూటి శివరామకృష్ణయ్య ,కొండవీటి శ్రీనివాసరావు,కాసు నాగభూషణ్ రెడ్డి,గుత్తికొండ శ్రీనివాసరెడ్డి,ఈదా శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,సాంబశివారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# గ్రేడ్ 5 కార్యదర్శులకు కౌన్సిలింగ్





గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్: గ్రేడ్ -5 కార్యదర్శులకు కౌన్సిలింగ్ ను సోమవారం ఉమ్మడి గుంటూరు జిల్లా లోని గ్రేడ్ -5పంచాయతీ కార్యదర్శుల కు జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఉమ్మడి జిల్లా లో 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన గ్రేడ్ -5 పంచాయతీ కార్యదర్శులు 154 మంది ఉన్నట్లు గుంటూరు జిల్లా పంచాయతీ అధికారి బీవీ నాగ సాయి కుమార్ తెలిపారు. మరో 62 మంది రిక్వస్ట్ బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ లో బాపట్ల డీ పీ ఓ కె ఎల్ ప్రభాకర్ రావు, పల్నాడు డీ పీఓ నాగేశ్వర్ నాయక్ పాల్గొన్నారు.

### పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటానికై

# రేపు జరిగే ఆందోళనను జయప్రదం చేయండి



పెదనందిపాడు మేజర్ న్యూస్: పెదనందిపాడు, కాకుమాను మండలాలలో వెంటనే పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు కోరారు. జూలై 1వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం పెదనందిపాడు తహసిల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు నల్లమోతు రాజేంద్ర, పసుపులేటి శేషగిరిరావు తో కలిసి సోమవారం పలు గ్రామాలలో రైతులతో సమావేశాలు నిర్వహించారు. పెదనందిపాడు మండలంలోని పాలపర్రు, రాజుపాలెం, పరిటాల వారి పాలెం, అన్నారం, నాగులపాడు, కాకుమాను మండలంలోని గార్లపాడు, పెద్దివారిపాలెం, కాకుమాను, కొమ్మూరు గ్రామాల్లో పొగాకు రైతులను కలిసి మంగళవారం పెదనందిపాడు లో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పెదనందిపాడు మండల రైతులను గుంటూరు చుట్ట గుంట వద్దకు, కాకుమాను మండల రైతులను పెదకాకాని వద్ద ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల వద్దకు పొగాకును తీసుకురమ్మంటున్నారని, అంత దూరం వెళ్లడానికి రవాణా ఖర్చులు అధికంగా అవుతున్నాయని, రిజెక్ట్ అయితే వెనక్కి తీసుకురావడానికి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పొగాకు పండించిన చోట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా, 50 కిలోమీటర్ల దూరంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. స్థానికంగా పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి

### - లీకులతో తాగునీరు వృధా

### - సాదాసీదాగా ముగిసిన కౌన్సిల్ సమావేశం

మేజర్న్యూస్-చిలకలూరిపేట: మున్సిపల్ సాధారణ సమావేశం సాదాసీదాగా ముగిసింది. సోమవారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత ప్రారంభమైంది. పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడం లేదని నిలదీశారు. పట్టణంలో కొన్ని వార్డుల్లో అభివృద్ధి పనులకు టెండర్లను ఆహ్వానించామని, మరికొన్ని వార్డుల్లో పిలవాల్సి ఉందని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అన్నారు. మునిసిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతం నుంచి ఎన్నో సార్లు చెబుతున్నా పట్టణంలోని మురుగు గణపవరం వ్యవసాయ భూముల్లోకి వస్తుందని ఆరోపించారు. ఇందుకు కారణం ప్రధాన కాల్వల్లో పూడికలు తీయటం లేదని, దీన్ని సరిచేయాలని కోరారు. కౌన్సిలర్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ విశ్వనాథ్ సెంటర్లో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వార్డుకి రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పారు. ఇంతవరకు ఇవ్వలేదని కౌన్సిలర్ వి. కోటా నాయక్ ప్రశ్నించారు. పదో వార్డు బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ ఆయా వార్డులో పనులు పెట్టేటప్పుడు చెప్పాలని, అమృత పథకం స్కీం పరిస్థితి ఏంటి అని నిలదీశారు. కళామందిర్ థియేటర్ ఎదురుగా ఉన్నటువంటి షాపులు పరిస్థితి అర్థం కావడం లేదని, మంచి నీటి ట్యాంకర్లు అద్దెకు తీసుకురావాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. పైపు లైన్ లీకేజీలు ఎందుకు ఎక్కువగా వస్తున్నాయని వెల్లడించారు. కౌన్సిలర్ కునాల ప్రమీల మాట్లాడుతూ పాత విజయ బ్యాంకు పక్కన ఉన్న రోడ్డు అంతా గుంతల మయంగా ఉందని తక్షణమే బాగు చేయాలన్నారు వీటి పైన మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి, డిఈ రహీం మాట్లాడుతూ అమృత పథకం స్కీమ్ వారికి రూ.4 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. కొన్నిచోట్ల



రోడ్లు పగలగొట్టారు. వారి చేత బాగు చేయించటమే కాకుండా పట్టణములోని పలు ప్రాంతాల్లో గుంతలను పుడిచే విధంగా చేస్తామన్నారు. ఉన్నటువంటి ట్రాక్టర్లు రిపేరు రావడం వల్లన అద్దెకు మంచినీటి ట్రాక్టర్లకు తీసుకుంటామని తెలిపారు. షాపులకు వేలంపాటలు నిర్వహించామన్నారు. కౌన్సిలర్లు చెప్పిన పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కౌన్సిలర్ యడ్ల ఇందిరా మాట్లాడుతూ తమ వార్డులో పనులు పెట్టలేదని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు.కౌన్సిలర్ జంగా సుజాత మాట్లాడుతూ తమ వార్డులోని కొండ్రుపాడు రోడ్డు వేయలేదని గతంలో ఈ విషయం చెప్పి ఉన్నామని తెలిపారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్, డి ఈ మాట్లాడుతూ కుక్కల బెడద నివారించే విధంగా చేస్తామని, త్వరలోనే ఆ రెండు వార్డుల్లో ఉన్నటువంటి పనులకు టెండర్లను పిలుస్తామన్నారు. అనంతరం ఎజెండాలోని అన్ని అంశాలు ఆమోదిస్తున్నట్లు ప్రకటించి, చైర్మన్ సభ ముగించారు.

# యూనిమోని సంస్థ నిర్వహించిన లక్కీడ్రా విజేతగా యామిని

### - విజేత యామినికి లాప్టాప్ ను అందజేసిన యూనిమోని జెడ్ ఎం శ్రీనివాస రెడ్డి

గుంటూరు సిటీ మేజర్ న్యూస్: యూనిమోని సంస్థ గుంటూరు శాఖ వారు స్టూడెంట్స్ స్టార్స్ స్కాలర్షిప్, రివార్డ్స్ ప్రోగ్రాం లో భాగంగా 2024-2025 వ సంవత్సరానికి గాను సోమవారం గుంటూరు శాఖ నందు నిర్వహించిన లక్కీ డ్రాలో ఎంఎస్. ఎస్. యామిని హెచ్ పీ లాప్టాప్ ను లక్కీ డ్రా లో గెలుపొందినట్లు యూనిమోని జోనల్ మేనేజర్ టి శ్రీనివాస రెడ్డి, రీజినల్ హెడ్ కే వెంకటసుబ్బయ్యలు సంయుక్తంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా కస్టమర్లతో మీటింగ్ జరిపి యూనిమోని సంస్థ వారు అందించే విదేశీ కరెన్సీ సేవలు, విమాన సర్విస్ టికెట్స్, టూర్స్ సేవలపై మరింతగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. గత 20 సంవత్సరముల నుండి గుంటూరు బ్రాంచ్ నందు అందించిన సేవలతో పాటు సంస్థ తరుపున కస్టమర్ల కోసం, మదుపరుల కోసం నిర్వహించే కాంపిటేషన్స్, అలాగే వాటిలో నెగ్గడం కోసం తీసుకోవా ల్సిన చర్యలను వివరించడం జరుగుతుందన్నారు. భారతదేశంలో 315 శాఖలతోటి ఆంధ్రప్రదేశ్లో 15 శాఖల తో యూనిమోని తన సేవలను విస్తృతంగా అందిస్తోంద న్నారు. స్టూడెంట్స్ స్టార్ట్స్ ప్రోగ్రాంలో భాగంగా యూనిమోని సంస్థ వారు విదేశాలలో చదువుకోవాలి అనుకుంటున్న విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించడానికి స్కాలర్షిప్ ను కూడా అందజేస్తుందని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. ఇందులో మొదటి బహుమతిగా ఐదు లక్షల రూపాయలు రెండవ బహుమతిగా 3 లక్షల రూపాయలు మరియు మూడవ బహుమతిగా ఒక లక్ష రూపాయల చొప్పున




ముగ్గురికి ఈ నగదు ను బహుమతిగా అందించడం జరుగుతుంది దీనికి అదనంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి హెచ్ పి ల్యాప్టాప్ ప్రతినెల ఒకరికి ట్రాలీ బ్యాగ్ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి అందించడం జరుగుతుంది. సోమవారం లక్కీ డ్రా లో గెలుపొందిన యామినికి కస్టమర్స్ మీటింగ్ సందర్భంగా అందరి సమక్షంలో లాప్టాప్ ను యూనిమోని జోనల్ మేనేజర్ టి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. రీజినల్ హెడ్ కే వెంకటసుబ్బయ్య బ్రాంచ్ మేనేజర్ ఎస్ ప్రసాద్ లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించగా పెద్ద సంఖ్యలో కస్టమర్లు, ఖాతాదారులు హాజరయ్యారు.



## అమరావతి మహాగణపతి ఉత్సవ కమిటీ

గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్: గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులో రాష్ట్రంలోనే అతిపెద్ద భారీ మట్టి అమరావతి మహాగణపతి. గుంటూరుఇన్నర్ రింగ్ రోడ్డు నందు గల ఆగస్టులో జరిగే వినాయక చవితిని పురస్కరించుకొని అతిపెద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాం అని కార్పొరేటర్ బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన వినాయక విగ్రహాన్ని ఆగస్టు 27 న ప్రతిష్ట చేసి కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం లో జరిగే హెూమాలు పూజలు లాగే అన్ని సంప్రదాయ, హెూమాలు, పూజలు, ఇక్కడ కూడా ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నాం అని తెలియజేశారు. వినాయక చవితి ఉత్సవం సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని సెక్రెటరీ లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు. నిమర్జనం కూడా ప్రతిష్టత్మకంగా ఫైర్ ఇంజెన్స్ తో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్కడే నిమర్జనం చేస్తాం, భక్తుల కోసం వివిధ రకాల స్టాల్స్, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మూవీ ఆర్టిస్టుల ఈవెంట్స్ నిర్వహిస్తున్నాం. స్వచ్ఛమైన నల్ల మట్టి, ఎర్ర మట్టి మరియు హాని కలిగించని రంగులతో చూడముచ్చటగా మట్టి వినాయకుని విగ్రహాన్ని రూపొందిస్తున్నాం అని కమిటీ సభ్యులు తెలియజేశారు. గుంటూరు జిల్లాతో పాటు పల్నాడు, బాపట్ల, కృష్ణ జిల్లాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారని కమిటీ సభ్యులు తెలియజేసారు.

### జె.కె.ఆర్.ఆధ్వర్యములో

## రాజధాని రైతులకు అండగా రిల్లే నిరసన దీక్ష




గుంటూరు సిటీ మేజర్ న్యూస్ : అమరావతి రాజధాని రైతులను భూ సేకరణ పేరిట పేదలను నమ్మించి, మభ్యపెట్టి లేనిపోని ఆశలు కల్పించి ల్యాండ్ పోలింగ్ పేరిట వారు ఇచ్చే ఎకరం భూమిలోనే పావు ఎకరం భూమి అభివృద్ధి చేసిరిటర్న్ ఇస్తానని (25 సెంట్లు) మిగిలిన 75 సెంట్లు భూమిని ప్రభుత్వం పేరట చేజిక్కించుకొని అభివృద్ధి పేరిట వ్యాపారాలు చేస్తూ అయినవారికి కట్టబెడుతున్నారని సామాజిక కార్యకర్తగా, ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుగా అమరావతి రాజధాని బిడ్డగా తాను వ్యతిరేకిస్తున్నట్లుగా జంజనం కోటేశ్వరరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. తాడికొండ మండలంలోని నిడుముక్కల గ్రామంలో ల్యాండ్ పూలింగ్ మాటున ప్రభుత్వం చేస్తున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి వినయ్ నిరాహార దీక్షను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు.రైతులందరూ కలసి పార్టీలకు అతీతంగా అందరూ వచ్చి ఈ రిల్లే నిరసన ధీక్షను విజయవంతం చేయాలని కోరుకుంటున్నట్లు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా రైతులకు ఒక ఎకరానికి 1 కోటి రూపాయిలు లేదా గవర్నమెంట్ వాల్యూవేషన్ ప్రకారం 4 శాతం అదనపు విలువను జోడించి ఇవ్వడంతో పాటు 1250 గజాల భూమి ఇవ్వాలని డిమాండ్. రైతు కూలీలకు ప్రతినెల 10 వేల రూపాయిలు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. 2వ సారి చేపట్టే ల్యాండ్ పూలింగ్ వల్ల నష్టపోయిన రియల్ ప్రమోటర్స్ కు తగిన నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

### ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ మరియు

# సాగుపై అవగాహన సదస్సు

### - యం.ఎల్. ఏ యరపతినేని





మాచవరం, మేజర్ న్యూస్ : మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ , అవగాహన సదస్సును ఉ ద్యాన శాఖ, పల్నాడు జిల్లా మరియు వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో ఈ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మన జిల్లాలో మొదటి విడతలో ఆయిల్ ఫామ్ సాగుకు 8 మండలాలు రాష్ట్ర ప్రభుత్వము ఎంపిక చేసి ఉన్నారు. 8 మండలాల్లో మన గురజాల నియోజకవర్గానికి సంబంధించి రెండు మండలాలు పిడుగురాళ్ల, మాచవరం ఎంపిక చేయటం ఎంతో సంతోషకరముగా ఉందన్నారు. అలాగే ఆయిల్ ఆయిల్ ఫామ్ అంటే నూనె పంట,మార్కెట్లో ఎప్పుడు డిమాండ్ ఉన్న పంట, ప్రతి సంవత్సరము ఒక లక్ష కోట్లు ఖర్చుపెట్టి విదేశాల నుండి 150 లక్షల టన్నుల వంట నూనెలు దిగుమతి చేసుకుంటున్నారు. అలాగే ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల నుండి కాపు మొదలయ్యి 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో, నిరంతర ఆదాయం వస్తుందన్నారు. దీనిలో తెగుళ్లు, చీడపీడలు ఇతర పంటలతో పోలిస్తే చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. అలాగే కోతులు, అడవి పందుల బెడద ఉండదన్నారు. ఆయిల్ పామ్ కొనుగోలులో దళారుల వ్యవస్థ ఉ ండదు నేరుగా రైతుల నుండి కంపెనీ వారు రైతులు పండించిన ఆయిల్ ఫామ్ గెలలు కొనుగోలు చేస్తుందన్నారు. ఇతర పంటలతో పోలిస్తే ఖర్చు ఫోను ఎకరాకు నికరంగా ఒక లక్ష రూపాయల పైన ఆదాయం మిగులుతుందన్నారు. అలాగే జిల్లా ఉద్యాన అధికారి ఐ. వెంకటరావు మాట్లాడుతూ జిల్లాలోని 8 మండలాల్లో ఆయిల్ పామ్ సాగు చేసుకోవడానికి గుర్తించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా 20 ఎకరాల్లో ఈరోజు ప్లాంటేషన్ చేయడం జరిగిందన్నారు. అలాగే ఆయిల్ పామ్ సాగు మరియు రాయితీ గురించి వివరించడం జరిగింది. ఆయిల్ పామ్ మొక్కల ఖరీదు పై 100% రాయితీతో ఒక హెక్టార్ కి 150 మొక్కల చొప్పున విదేశీ మొక్కలకు 193 రూపాయలు, దేశీ మొక్కలకైతే 133 రూపాయిలు చొప్పున 29 వేల రూపాయలు రాయితీ ఇవ్వబడుతుందన్నారు. సాగు ప్రోత్సాహంలో భాగంగా హెక్టారుకు 50% రాయితీపై 4 సంవత్సరాలు గాను 21000 మించకుండా రాయితీ ఇవ్వబడుతుందన్నారు. అలాగే అంతర పంట సాగుకై 4 సంవత్సరాల గాను 21000 రాయితీ ఇవ్వబడును. బిందు సేద్యం ద్వారా కూడా ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ నియమ నిబంధనల ప్రకారంగా ఆయిల్ పామ్ సాగు చేసుకున్న రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేయ దలుచుకున్న రైతులు కచ్చితంగా నీటి వసతి ఉండి బోర్వెల్ సదుపాయం ఉండి ఎండాకాలంలో కూడా నీళ్లు ఉండేటట్లయితే రైతు సాగు చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా డాట్ సెంటర్ శాస్త్రవేత్త నగేష్ , మాట్లాడుతూ మిరపలో చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలు మరియు వేయవలసిన ఎరువుల మోతాదును రైతులకు వివరించడం జరిగింది. వ్యాల్యూ ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎం. రామ్మోహన్ రావు , మాట్లాడుతూ మాచవరం మండలంలో దాదాపుగా 212 ఎకరాల్లో రైతుల్ని ఆయిల్ ఫామ్ సాగుకు గుర్తించడం జరిగిందన్నారు. అదేవిధంగా కంపెనీ ద్వారా ఆయిల్ పామ్ గెల్లలు కొనుగులు కేంద్రాలు ను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తామని చెప్పారు . ఆయిల్ పామ్ పంట యొక్క మెలుకువలు మరియు యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. 2024-25 సంవత్సరానికి గాను 925 ఎకరాలు సాగులో ఉందన్నారు, అలాగే 2025-26 సంవత్సరానికి గాను 1450 ఎకరానికి గాను గుర్తచడం జరిగిందన్నారు, అందులో భాగంగా 250 ఎకరాలు ఈరోజు మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ. వెంకటరావు , జిల్లా ఉధ్యాన అధికారి, పల్నాడు, పి. రామకృష్ణ , సీఈఓ, వేల్యూ ఆయిల్ కంపెనీ, వైస్ ప్రెసిడెంట్ యం. రామ్మోహన్ రావు ,యం. నగేష్ , దాట్ సైంటిస్ట్స్, బి. శ్రీకృష్ణ దేవరాయలు, ఏ డి ఏ అగ్రికల్చర్, తాసిల్దార్ యన్. నాగమల్లేశ్వరావు,ఎంపీడీఓ డి. విష్ణు చిరంజీవి , ఉద్యాన శాఖ అధికారి, గురజాల వై . మోహన్ , ఉద్యాన శాఖ అధికారి, పిడుగురాళ్ల యం. అంజలి బాయ్ , ఏ ఓ రామమ్మా , యం. ఐ ఈ బద్రు నాయక్ , ఏరియా మేనేజర్, యం. నవీన్ ,పాల్గొన్నారు. మండల కన్వీయర్ బి. వెంకటేశ్వర్లు ,గ్రామ పెద్దలైన . జానీ భాష, .దస్తగిరి, రామి రెడ్డి, . సుభాని, . అమర్నాథ్, ఖాదర్ వలి నీటి సంఘాల అద్యక్షులు, గౌస్, పి పకీరా, పి పూర్ణయ్య, సిహెచ్ మాభూసుభాని. అంకిరెడ్డి, వెంకయ్య మాచవరం తేదేపా అధికార ప్రతినిధి -. శేఖర్ మరియు గ్రామ నాయకులు మరియు మండలం లోని వివిధ గ్రామాల రైతులు సుమారు 400 మంది పాల్గొన్నారు.



### తుమ్మూరు కోట

## లిఫ్ట్ ఇరిగేషన్‌కు అనుమతులు కోరారు

### - ఎమ్మెల్యే జూలకంటి

రెంటచింతల మేజర్ న్యూస్: మండలంలోని తుమ్మూరు కోట గ్రామ శివారు కొత్త గంగరాజు పల్లె వద్దగల కృష్ణానదిపై లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ ఆవశ్యకతను మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్ళినట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు ఆదివారం ఎమ్మెల్యే రెంటచింతలలో విలేకరులతో మాట్లాడుతూ గతఆరెళ్లుగా పెండింగ్లో ఉన్న ఈలిఫ్ట్ ఇరిగేషన్ అనుమతులకు సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు కదల్లేదు అన్నారు కొత్త గంగరాజు పల్లె కొత్తూరు కొత్తపల్లి కొత్త పుల్లా రెడ్డిగూడెంలో మొత్తం 15900 ఎకరాల ఆయుకట్టకు గాను గతంలో అంచనాలు తయారు చేశారని చెప్పారు తుమ్మూరు కోట లెఫ్ట్ కు 22 కోట్లు ఖర్చు అవుతుందని దీనికి సంబంధించి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు రెవెన్యూ అధికారులు ఆయాకట్టు సర్వే నంబర్లతో సమగ్ర సమాచారాన్నిస్తే అనుమతుల కోసం ప్రభుత్వాన్ని కోరుతామన్నారు

## కారుణ్య నియామకకు ఉత్తర్వులు అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజతో కలసి కారుణ్య నియమకాలకు సంబంధించి ప్రొహిబిషన్ &ఎక్సైజ్ శాఖ (1), కాలేజీ ఎడ్యుకేషన్ (1) , ట్రెజరీ శాఖ (1) లలో మొత్తం ముగ్గురిని జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ జారీ చేసిన నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ నిబద్ధతతో, అంకితభావంతో ప్రభుత్వ సర్వీసును క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. నిబంధనల మేరకు నెల రోజుల లోపు వారికి కేటాయించిన శాఖలలో డ్యూటికి రిపోర్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే. ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, పీడీ హౌసింగ్, డీఆర్డీఏ ప్రసాద్, విజయలక్ష్మీ, సిపిఓ శేషశ్రీ , జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి , రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ డి.శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మీ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ , ఆర్డిఓ కే. శ్రీనివాస రావు, కలెక్టరేట్ ఏవో పూర్ణ చంద్రరావు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్స్ స్కూల్స్ ప్రిన్సిపల్ ఆనంద బాబు, కలక్టరేట్ లోని విభాగాధిపతులు పాల్గొన్నారు.

## పేద ముస్లింల సంక్షేమానికే వక్ఫ్ నిధులు

**గత పాలనలో నిధులన్నీ దుర్వినియోగం**

**నెల్లూరులో వక్ఫ్ బోర్డు సమీక్షలో ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



వక్ఫ్ బోర్డు నిధులను పేద ముస్లింల సంక్షేమానికి అందేలా కృషి చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ప్రతి నెలా వక్ఫ్ బోర్డు సమీక్షల్లో భాగంగా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజీజ్ అధ్యక్షతన నెల్లూరు జిల్లాలో నిర్వహించి సమావేశానికి ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న పాలకులు యథేచ్ఛగా, ముస్లిం మైనారిటీ నిధులను తప్పుదారి పట్టించారని విమర్శించారు, ముస్లింల అభివృద్ధి కోసం ఏ రూపాయినీ వినియోగించకుండా ఆ నిధులను ఖాళీ చేశారనుని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లిం మైనారిటీల అభివృద్ధి ధ్యేయంగా, వారికి అందజేయవలసిన నిధులను న్యాయంగా వారి అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ వక్ఫ్ బోర్డు కమిటీ నిర్ణయంతో, ముస్లిం సోదరులకు కేటాయించిన నిధులను వారి అభివృద్ధికి తోడ్పడేలా పని చేస్తాయన్నారుమ. ప్రతి నెలస వాటి మీద సమీక్ష నిర్వహించి, ముస్లిం మైనారిటీకి సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తామని వెల్లడించారు. బోర్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777


# టెండర్లు పిలుస్తున్నారు.. పనులు ప్రారంభానికి నోచుకోవడం లేదు

## అధికారుల తీరుపై కౌన్సిలర్ల అసహనం - రసాబాసగా తెనాలి కౌన్సిల్ సమావేశం



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలో అభివృద్ధి పనులకు టెండర్లు పిలుస్తున్నారు కానీ ఒక్క పనికూడా కాంట్రాక్టర్లు ప్రారంభించడం లేదు అలతంప్పుడు టెండర్లు పిలవడం దేనికని టిడిపి కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లను గౌరవించడం లేదు. వార్డుల్లో గ్యాంగ్ వర్కు, పంటకాల్వ పూడికతీత పనులు కౌన్సిలర్లకు తెలియజేయడం లేదు. కౌన్సిలర్లు అంటే లెక్కలేదా ప్రజా ప్రతినిధులకు అధికారులు ఇచ్చే గౌరవం ఇదేనా అని వైసిపి కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య ప్రశ్నించారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎజెండాలో మొదటి అంశం చదవగానే పట్టణంలో అభివృద్ధి పనులు ప్రారంభానికి నోచుకోకపోవడంతో టిడిపి కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు కౌన్సిల్ లో ప్రశ్నించారు. బిల్లులు చెల్లింపు నిలిచిపోవడం వల్ల కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదని చైర్ పర్సన్ రాధిక తెలిపారు. దీనివల్ల పనుల ప్రారంభంలో జాప్యం జరుగుతున్నదని చెప్పారు. వైసిపి సభ్యులు తాడిబోయిన రామయ్య అధికారుల తీరుపై ప్రశ్నించగా ఇది మంచి పద్ధతి కాదని, అధికారులు మరోసారి ఇలా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్ రాధిక హెచ్చరించారు.

**వైస్ చైర్మన్ చెప్పినా పట్టించుకోరా..**

పట్టణంలో మంచినీటి సరఫరాలో సమస్యను ఏఈ దృష్టికి తీసుకువెళ్లాను. పది రోజులు దాటిన ఆ అధికారి స్పందించలేదు. సొంత నిధులతో పనిచేయించానంటూ వైస్ చెర్మన్ మాలేపాటి హరిప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే వైస్ చైర్మన్ తప్ప దేనికి పనులు కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వైస్ ఛైర్మెన్ అని చెప్పుకోవడానికి కూడా సిగ్గుగా ఉందన్నారు. ఇందుకు స్పందించిన చైర్ పర్సన్ రాధిక ఏ ఈ సూరిబాబును మందలించి భవష్యత్తులో ఇలా జరగకుండా చూడాలని హెచ్చరించారు.

**మంత్రి మనోహర్ చెప్పినా పనులు చేయరా..**


మంత్రి నాదెండ్ల మనోహర్ 40 వ వార్డులో పర్యటించిన సమయంలో రెండు అభివృద్ధి పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ పనులు ఇప్పటికీ ప్రారంభించలేదని వైస్ ఛైర్మెన్ అత్తోట నాగవేణి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు వైస్ ఛైర్మెన్ అంటే లెక్కలేదని, మంత్రి ఆదేశాలు కూడా పట్టించుకోరా అని అసహనం వ్యక్తం చేశారు. తన వార్డులో ఒక్క అభివృద్ధి పని జరగలేదని, పనులు వెంటనే చేయించేలా చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ ను ఆమె కోరారు. పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లో సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించాలని కోరారు. ఎజెండాలోని 24 అంశాలను ఆమోదిస్తున్నట్లు చైర్ పర్సన్ రాధిక తెలిపారు. సమావేశంలో ఇంచార్జ్ కమిషనర్ లక్ష్మీపతి, ఎం ఈ శ్రీకాంత్, మేనేజర్ విల్సన్ జయకర్, ఆర్వో రాంప్రసాద్ ఏసీపీ శివన్నారాయణ పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# పర్మిట్ రూమ్‌ల ఏర్పాటుపై ఏపీ ఎక్సైజ్ శాఖ ఆలోచన

## మందు బాబులకు త్వరలో ఆశాజనకమైన ప్రకటన..!

**గుంటూరు నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలోని మందుబాబులకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే గుడ్ న్యూస్ వినిపించే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ ఖజానా ఆదాయం పెంచటంపై ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే పర్మిట్ రూమ్‌ల ఏర్పాటుపై ఏపీ ఎక్సైజ్ శాఖ ఆలోచన చేస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన ఎక్సైజ్ పాలసీని ఎన్డీఏ కూటమి సర్కారు రద్దు చేసిన సంగతి తెలిసిందే. 2024 అక్టోబర్ నుంచి ఏపీలో నూతన మద్యం విధానం అమల్లోకి వచ్చింది. గతంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహించగా.. ఈసారి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. నూతన మద్యం విధానం ద్వారా రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరింది. లిక్కర్ షాపుల లైసెన్స్ కోసం దరఖాస్తుల ద్వారానే సుమారుగా 1900 కోట్లు ఆదాయం సమకూరింది. అలాగే కొత్త ఎక్సైజ్ పాలసీ కారణంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఖజానాకు సుమారుగా రూ.28 వేల కోట్లు ఆదాయం వచ్చిందని అంచనా. అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో దరఖాస్తులు ఉండవు. దీంతో దరఖాస్తు రుసుం ద్వారా సమకూరిన రూ. 1900 కోట్లు ఎలా రాబట్టాలనే దానిపై ఏపీ ఎక్సైజ్ శాఖ ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలోనే పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. సెప్టెంబర్ నుంచి ఏపీలో పర్మి రూమ్‌లకు అనుమతి ఇవ్వొచ్చని సమాచారం. పర్మిట్ రూమ్ అనుమతి కోసం గతంలో ఏడాదికి రూ.5 లక్షల రూపాయలు లిక్కర్ షాపు యజమానుల నుంచి వసూలు చేశారు. అయితే ఈ సారి ఏపీ ఎక్సైజ్ శాఖ ప్రణాళిక మార్చినట్లు సమాచారం. పర్మి రూమ్‌ల అనుమతులు రెండు విభాగాలుగా విభజించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లిక్కర్ షాపులకు అయితే పర్మిట్ రూమ్ ఫీజు రూ.7.5 లక్షలు, మిగతా చోట్ల రూ. 5 లక్షలుగా ప్రతిపాదించారు. ఈ పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇవ్వడం ద్వారా సుమారుగా ప్రభుత్వ ఖజానాకు రూ.200 కోట్లు ఆదాయం వస్తుందని ఏపీ ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా మద్యం దుకాణాల వద్ద మద్యం తాగేవారు.. లిక్కర్ షాపుల వద్ద కొనుగోలు చేసి అక్కడే తాగుతుంటారు. అయితే ఇలా మద్యం తాగకుండా గతంలో పర్మిట్ రూమ్‌లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పర్మిట్ రూమ్ అంటే లిక్కర్ షాపు పక్కనే ఉన్న ఓ చిన్న గది. అందులో కేవలం నిల్చొని మద్యం తాగేందుకు పర్మిషన్ ఉంటుంది. అలాగే మద్యం తాగేందుకు గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు, స్నాక్స్ వంటివి అందుబాటులో ఉంటాయి. అయితే వీటిని గతంలో రద్దు చేశారు. ఇప్పుడు మరోసారి అనుమతి ఇవ్వాలనే ఆలోచనలో ఏపీ ఎక్సైజ్ శాఖ ఉంది. వీటిని అనుమతిస్తే బహిరంగంగా మద్యం తాగే పరిస్థితి ఉండదని.. అధికారులు చెప్తున్నారు. అయితే పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇస్తే లిక్కర్ షాపులు మినీ బార్లుగా మారుతాయనే భయాలు కూడా ఉన్నాయి.





## గోళ్ళపాడు కేజీబీవీ జూనియర్ కళాశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలం,గోళ్ళపాడు గ్రామం వద్ద రెండు కోట్ల అరవైవేల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న కేజీబీవీ జూనియర్ కళాశాలకు స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ, మండల, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రైతులకు సబ్సిడీపై సాంకేతిక పరికరాలు...**

ముప్పాళ్ల మండలం, చాగంటి వారి పాలెం మెయిన్ రోడ్ గ్రౌండ్ నందు పంటల పై మందులను పిచికారి చేసే పది లక్షల రూపాయలు విలువైన డ్రోన్లను రాయితీ మీద 1,96,200కు ఇరుకుపాలెం గ్రామానికి చెందిన చంద్రబోస్ డ్రోన్ గ్రూప్, బొల్లవరం గ్రామానికి చెందిన సిద్ది విఘ్నేశ్వర కిసాన్ డ్రోన్ గ్రూప్ కు శాసన సభ్యులు కన్నా చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరికరాలను పెద్ద మొత్తంలో రాయితీపై కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని ఎమ్మెల్యే కన్నా తెలిపారు.